రాగం: హంసనాదం

తాళం: రూపకం

తెలిసితేమోక్షము తెలియకున్న బంధము
కలవంటిది బదుకు ఘనునికిని

1. అనయము సుఖమేడ దవల దుఃఖమేడది
తనువుపై నాసలేనితత్వమతికిని
వొనిగితే బాపమేది పుణ్యమేది కర్మమందు
వొనరగ ఫలమొల్లనియోగికిని

2. వేవేలువిధులందు వెరపేది మరపేది
దైవమునమ్మినయట్టిధన్యునికిని
శ్రీవేంకటేశ్వరుడు చిత్తములో నున్నవాడు
ఈవలేది యావలేది ఇతనిదాసునికి